సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 11 జూలై 2024 పేజీలు 10

## వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద

# సంపుల నిర్మాణం



- మొత్తం 140 ప్రాంతాల్లో నిర్మాణానికి సన్నాహాలు
- ముందుగా రూ. 20 కోట్లతో 11 ప్రాంతాల్లో నిర్మాణం
- ఒక్కో సంపు సామర్థ్యం 10 లక్షల లీటర్లు
- అనువైన స్థలాల గుర్తింపునకు ఆదేశాలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వర్షాకాలంలో నగర వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. వానాకాలంలో నీరు నిలిచే ప్రాంతాల్లో (వాటర్ లాగింగ్) సంపులను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. ముందుగా ఖైరతాబాద్, జూబ్లీహిల్ సర్కిళ్ల పరిధిలో రూ.20 కోట్లతో మొత్తం 11 ప్రాంతాల్లో 10 లక్షల లీటర్ల సామర్థ్యంతో సంపులు నిర్మించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో.. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్.. క్షేత్ర స్థాయిలో అనువైన స్థలాల కోసం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఖైరతాబాద్ జంక్షన్, రాజ్ భవన్ రోడ్డులోని లేక్ వ్యూ గెస్ట్ హౌజ్, సోమాజిగూడ ఆర్టీఏ ఆఫీసు ప్రాంతాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. నగర వాసులకు ఇబ్బందులు లేకుండా 140 వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో సంపులు నిర్మించాలని

మిగతా 2లో

## సమస్యల పరిష్కారం కోసం

# త్వరలో సీఎంను కలుస్తా

- అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతా
- బిఎన్‌రెడ్డినగర్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్-1 లో అసోసియేషన్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, ఫేస్-2లో వాకింగ్ ట్రాక్, పార్క్ సుందరీకరణకు శంఖుస్థాపనతో పాటు బిఎన్‌రెడ్డినగర్ కాలనీలో పార్క్ సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏనగరంలో లేని పార్క్‌లను ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేశామన్నారు. బిఎన్‌రెడ్డినగర్ వాసుల కోరిక మేరకు పార్క్ అభివృద్ధికి నిధులు కెటాయించామని, రాబోయే

మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. బుధవారం 130 సుభాష్ నగర్ డివిజన్ పాండు బస్తిలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో నెలకొని ఉన్న నూతన సిసి రోడ్డు పనుల గురించి, వర్షాకాలంలో నెలకొని ఉంటున్న నీటి ముంపు సమస్యను పరిష్కరించాలని పలువురు బస్తీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో సుభాష్ నగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలిపోతే అతి త్వరలో

మిగతా 2లో

# అందరం కలిసి క్యాన్సర్‌ను జయిద్దాం



- క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం ఒక్కటే మార్గం: సీపీ అవినాష్ మహంతి
- అక్టోబర్ 6 న గచ్చిబౌలి స్టేడియంలో అవగాహనా ర్యాలీ

వివరాలు 2లో

# హంశరామ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి హంశరామ్‌కు బర్త్ డే విషెస్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆర్గనైజర్స్ నక్క రమేష్ మనోజ్ యాదవ్, ఆధ్వర్యంలో హంశరామ్ పుట్టినరోజు వేడుకలు తన స్వగృహంలో మిత్రులందరి సమక్షంలో శాలువాగప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతి మిత్రుడు పేరు పేరునా హంశరామ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హంశరామ్ మాట్లాడుతూ... తన పుట్టినరోజు గుర్తుంచుకొని మా ఇంటికి వచ్చి పుట్టినరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మిత్రులందరికీ హంశరామ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మిత్రులు దేవరుప్పుల ఆంజనేయులు , పద్మ పాండురంగం, దేవరుప్పుల విజయ్ కుమార్, దేవరుప్పుల బాలకృష్ణ , వెంకటేశ్వర్లు పయ్యావుల సత్తయ్య ,ఆర్టీసీ రాములు, , మల్లేష్ గౌడ్ ,తండు అంజయ్య గౌడ్ , గంగాధర్, దేవేందర్, నామాల కృష్ణ, గడ్డమీద సత్యనారాయణ, పూజారి సోమయ్య, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలి

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో వనమహోత్సవంలో కార్పొరేటర్ పూజిత గౌడ్,శేరిలింగంపల్లి జోన్ యుబిడి సిబ్బందితో కలిసి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు ఎంతో ముఖ్యమని,ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చని తెలంగాణకు సహకరించాలని వన మహోత్సవంలో అందరిని భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.



# వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద సంపుల నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి :** ప్రభుత్వం సంకల్పించిందన్నారు. సంపుల నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని ఆయన జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఇదే విషయమై.. జీహెచ్ఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్లు, ఎస్ఈలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.వర్షం కురిసే సమయంలో వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో నీరు ఆగుతుంది. ఫలితంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ సమస్యను అధిగమించడానికి ఆయా ప్రాంతాల్లో సంపులు నిర్మిస్తారు. ఇందులో ఆ వర్షపు నీటిని సేకరిస్తారు. అనంతరం ఆ నీటిని సమీపంలోని నాలాల్లో పంపింగ్ చేస్తారు. **సంపులు నిర్మించే ప్రాంతాలు:** ★ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్, కేసీపీ జంక్షన్ మెర్క్యూర్ హోటల్, ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీస్, ద్వారక హోటల్, లక్కీ హోటల్, ఖైరతాబాద్ రైల్వే గేట్, ఖైరతాబాద్ పెట్రోల్ పంపు, జోయాలుక్కాస్, అమీర్ పేట్ ఇమేజ్ హాస్పిటల్. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం త్వరలో సీఎంను కలుస్తా

**మొదటి పేజీ తరువాయి :** రోజుల్లో భవిష్యత్ తరాల కోసం నియోజకవర్గంలో ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్కెడినగర్‌లోని డిపిఎస్ గ్రౌండ్, సచివాయనగర్‌లోని గాయత్రిగ్రౌండ్, శివాజీ గ్రౌండ్, ఇతర ప్రాంతాలోని పలు కాలనీలలో ఉన్న ఖాళీ స్థలాలను అబివృద్ధి చేసి ప్లే గ్రౌండ్స్‌గా అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిఓ 118 పై కాలనీల వాసులకు న్న అపోహలను తొలగించే విధంగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి యం. ధన్‌రాజ్, ఉపాధ్యక్షులు జి. నవీన్‌కుమార్, కోశాధికారి బి. రాములు, జాయింట్ సెక్రటరీ పి.వెంకట్‌రెడ్డి, కల్చరల్ సెక్రటరీ జి. రవికిరణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు అలెగ్జాండర్, పి. సత్యనారాయణ, మంగపతిరావు, శత్రుఘ్నరావు, నారాయణ, శ్రీనివాస్‌గౌడ్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్, బిక్షపతి, నాయకులు మాధవరం నర్సింహ్మారావు, సామ బుచ్చిరెడ్డి, నక్క వెంకటస్వామి యాదవ్, గడ్డం మల్లేష్‌గౌడ్, అనిల్‌కుమార్, మునగాల రాఘవేందర్‌రావు, గౌరిశెట్టి మనోజ్, పోగుల రాంబాబు, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్ , అన్నపూర్ణ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారం శ్రీనివాస్ రెడ్డి మధు ముదిరాజ్, వాసుచారి, భీష్మాచారి, మంజుల, రామాంజనేయులు, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, కుమార్, కృష్ణ, సత్తయ్య, రాంరెడ్డి, కృష్ణారావు, బోనాల శ్రీనివాస్, బోనాల మోహన్ రావు కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**
చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, యూసుఫ్, గుబ్బల లక్ష్మీనారాయణ, జనుముల ప్రభాకర్, కావలి రవి, శివ, నవనాథ్ యాదవ్, బస్తీవాసులు బాబు, షాకీర్, పరశురాం, వినోద, రమ్య, శ్యామల, డీఈఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, వాటర్ వర్క్స్ డీజీఎం రాజేష్, మేనేజర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసి క్యాన్సర్‌ను జయిద్దాం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : క్యాన్సర్ను ముందస్తుగా గుర్తించడం ఒక్కటే మార్గమని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి పేర్కొన్నారు.బుధవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ లోని కార్యాలయంలో గ్రేస్ క్యాన్సర్ రన్ 2024 పోస్టర్,తేదీ, థీమ్, రిజిస్ట్రేషన్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజికల్, వర్చువల్ మోడ్ల ద్వారా 130 దేశాల నుండి 1 లక్ష మంది పాల్గొనే ఈ రన్ అక్టోబర్ 6వ తేదీన జరగనుందని తెలిపారు. హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజెస్ , సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, అనేక ఇతర సంస్థల భాగస్వామ్యంతో నిర్వహించబడుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన పరుగని అన్నారు.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన రన్ అవుతుందని సీపీ తెలిపారు..ఈ రన్ నుండి వచ్చే నిధులు పేదల క్యాన్సర్ స్క్రీనింగ్లో ఉపయోగించబడతాయని అదేవిధంగా ముందస్తుగా గుర్తించే ప్రాప్యతను నిర్ధారిస్తాయని అన్నారు.గ్రేస్ ఫౌండేషన్ గతేడాది క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా 40,000 మంది పేదల ప్రాణాలను కాపాడిందని సీపీ తెలిపారు.. రన్ ద్వారా సేకరించిన నిధులు, లక్ష మందిని పరీక్షించడం,చాలా మంది ప్రాణాలను కాపాడటం లక్ష్యంగా పెట్టుకున్నాయని అన్నారు.అనంతరం డాక్టర్ చినబాబు మాట్లాడుతూ, గ్రేస్ క్యాన్సర్ రన్ కేవలం రేసు కంటే ఎక్కువ; ఇది అవగాహన, విద్య ముందస్తుగా గుర్తించడం ద్వారా ప్రాణాలను రక్షించడానికి అంకితమైన ఉద్యమం. పాల్గొనడం ద్వారా, మీరు కీలకమైన క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్లు, పరిశోధన కార్యక్రమాలకు సహకరిస్తారని,క్యాన్సర్ లేని ప్రపంచాన్ని చూడాలనుకుంటున్నాం. భారతదేశంలో దాదాపు 80% మరణాలకు నాలుగు ఆరోగ్య సమస్యలే కారణం. క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తులు మరియు మధుమేహం, అతను చెప్పాడు. రన్ నుండి వచ్చిన నిధులతో, మేము 40,000 మంది పేద, గ్రామీణ జనాభాను పరీక్షించాము. ఈ ఏడాది లక్ష మందిని ఉచితంగా పరీక్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.క్యాన్సర్ సర్జన్గా, నాకు ఆ బాధ తెలుసు. నేను ఈ కారణంపై పూర్తి సమయం పని చేస్తున్నానని, నా జీవనం కోసం పార్ట్టైమ్గా డాక్టర్గా పనిచేస్తున్నానని డా.చిన్నబాబు తెలిపారు.

## సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఈ.వెంకటాచారి తహసిల్దార్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంనుంచి గూగుల్ మీట్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి,మండలాలవారిగా సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. జిల్లాలో 207వరకు సి.ఎం. ప్రజావాణిలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అధికంగా ఖైరతాబాద్ మండలంలో 61 దరఖాస్తులు,షేక్‌పేట్ మండలంలో 29,మారెడుపల్లిలో 22,సికింద్రాబాద్ ఆర్డీవో కార్యాలయంలో 39 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. బహదూర్‌పురా, హిమాయత్‌నగర్, సికింద్రాబాద్,తిరుమలగిరి మండల కార్యాలయాల్లో సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు అన్ని పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ.లు మహిపాల్,దశరథ్ సింగ్,ఈ-డి.ఎం. రజిత, ప్రదీప్‌కుమార్, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం అందజేసిన జెఎన్‌పిహెచ్‌ఎస్ ఎండీ



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ 12వ డివిజన్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీపోచమ్మ ఆలయ నిర్మాణానికి

**★మకరతోరాణానికి రూ.11 వేల విరాళం అందించిన మురళిధర్‌రెడ్డి**

జెఎన్‌పిహెచ్‌ఎస్ మేనేజింగ్ డైరెక్టర్స్ అభిషేక్‌గౌడ్ రాజయ్యగౌడ్ రూ. 50 వేలు, మకరతోరాణానికి మురళిధర్‌రెడ్డి రూ.11 వేల విరాళంను ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు స్థానిక కార్పోరేటర్ మునిగాల సతీష్‌కుమార్‌మేరుకు బుదవారం అందజేశారు. కమిటి సభ్యులు దాతలను అభినందించారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మునిగాల సతీష్‌కుమార్ మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తాను కార్పోరేటర్‌గా గెలిచిన తర్వాత డివజన్‌లో శ్రీవినాయకుడి ఆలయం అద్భుతంగా నిర్మాంచాని తెలిపారు. అమ్మ వారి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు దొంతగాని సాంబయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌చారి, కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సత్యనారయణ, సుశీల బాబు, అడ్వైజర్ శ్రీనివాస్, యాదగిరి, సాయి, రాము, ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# 60యేళ్ళకు పైగా పూజలు అందుకుంటున్న అమ్మవారు లైబ్రరీ 'రేణుకా ఎల్లమ్మ'!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃచిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ స్థాపించి 60యేళ్ళకు పైగా అయ్యింది. లైబ్రరీ నిర్మాణానికి ముందు ఈ ప్రాంగణంలో బావి ఉండేది. బావిలోనే ఎల్లమ్మ దేవత వెలిసిందని తెలుస్తుంది. లైబ్రరీ నిర్మాణం అయిన మొదట్లో ఇక్కడ పనిచేసిన ఉద్యోగులు పోచమ్మకు పూజలు చేసేవారని తెలుస్తుంది .బావి పూడ్చాక ఇప్పుడున్న ప్రాంతంలో వేపచెట్టుకింద్రకు అమ్మవారు తరలి వ వచ్చిందని భక్తులు చెబుతున్నారు. లైబ్రరీ ఉద్యోగి మండల యాదమ్మ బాల్యం లో ఈ చెట్టుకింద అమ్మవారికి పూజలు చేసేవారని తెలిపింది. ఈ ప్రాంగణంలో నాడు నివాసం ఉన్న తోట మాలి సోమన్న కుటుంబం కూడా తరచూ పూజలు చేయడం తాను చూసానని తెలిపింది యాదమ్మ. తాను పుట్టకముందునుండే ఇక్కడ అమ్మవారు వెలిసిందని తెలిపింది.తన పెళ్ళి అయ్యాక, తన భర్త సీసీఎల్‌ల్లో ఉద్యోగం చేసేవారని ఆయన అనంతరం తాను ఉద్యోగిగా చేరానని యాదమ్మ తెలిపింది. లైబ్రరీ ప్రాంగణంలో రాత్రివేళ అమ్మవారి సంచరించేదని నైట్ డ్యూటీ చేసే ఉద్యోగులు తరచూ చెప్పేవారు. వింత చప్పుళ్ళు విన్పించేవని తరచూ పూజలు చేయడం చేసేవాళ్ళమని ఉద్యోగులు పేర్కొన్నారు.బోనాల వేళ పాముదూపంలో అమ్మవారు కన్పించేదని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ తొలి ఛైర్మెన్ కే.ప్రసన్నారామ్మూర్తి చొరవతో, కార్యదర్శి పి.పద్మజ, ఉద్యోగసంఘాల సహకారంతో చెట్టుక్రింద చిన్నపాటి గుడిని కట్టడం జరిగింది. దీంతో అమ్మవారికి ఓ నివాసం ఏర్పాటు అయ్యిందని దాంతో రాత్రివేళ అమ్మవారు ప్రాంగణంలో రాత్రివేళ తిరగడం ఆపివేసిందని యాదమ్మ తెల్పుతుంది. తమ ఇంటి దైవం నల్లపోచమ్మ మల్లన్న అని మండల యాదమ్మ పేర్కొంది.తన ఒంటిపైకి అమ్మవారు రావడం బాల్యం నుంచి ఉందని ఆమె తెలుపుతుంది. రేణుకా ఎల్లమ్మ గుడికి నిత్యం ధూపదీపనైవేధ్యాలు సమర్పిస్తూ అమ్మవారిని ప్రసన్నం చేసుకోవడం జరుగుతుందని యాదమ్మ తెలిపారు. విద్యార్థుల పై ,ఉద్యోగులపై , చిక్కడపల్లి వాసులపై చల్లని చూపు ప్రసరిస్తుంది రేణుకా ఎల్లమ్మ అని యాదమ్మ పేర్కొంది.గోల్కొండ బోనాలు ప్రారంభమైన రోజే సీసీఎల్ ప్రాంగణంలోని రేణుకా ఎల్లమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేసామన్నారు. మంగళవారం తొలిబోనం సమర్పించామన్నారు. ప్రతి యేడు 7వారాలు పూజలు చేసేవారమని తెలిపారు. చిక్కడపల్లిలో అమ్మవారిపూజలు జరిగే రోజే సీసీఎల్‌లో బోనాలు ఉండే అవకాశం ఉందని,అధికారులు, ఉద్యోగులు సహకారంతో ఈ బోనాలను సీసీఎల్ ప్రాంగణంలో నిరాడంబరంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని సీసీఎల్ ఉద్యోగి, ఆలయ పూజారి మండల యాదమ్మ తెలిపారు.



# తమన్నా మేకప్ స్టూడియో, అకాడమీ 43వ బ్యాచ్ ప్రో మేకప్ కోర్సు కాన్వకేషన్




హైదరాబాద్ మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లోని తమన్నా మేకప్ స్టూడియో మరియు అకాడమీ తమ ప్రో మేకప్ కోర్సు యొక్క 43వ బ్యాచ్ స్నాతకోత్సవాన్ని సగర్వంగా జరుపుకున్నాయి. ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్ట్ తమన్నా రూజ్ నిపుణుల మార్గదర్శకత్వంలో, గ్రాడ్యుయేట్లు ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్రీలో తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు మరియు ఇప్పుడు అందం పరిశ్రమలో ఆశాజనక వృత్తిని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. విద్యార్థులు ప్రత్యేకంగా హాజరైన ఈ కాన్వొకేషన్ వేడుక, మేకప్ ఆర్టిస్ట్రీ పట్ల వారి అంకితభావం, కృషి మరియు అభిరుచికి పరాకాష్టగా నిలిచే ఒక ముఖ్యమైన సందర్భం. కోర్సు అంతటా అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు విద్యార్థులు వారి ధృవపత్రాలు మరియు ప్రశంసలను అందుకోవడంతో ఈవెంట్ ఉత్సాహాన్ని మరియు విజయాన్ని మిళితం చేసింది.తమన్నా మేకప్ స్టూడియో మరియు అకాడమీ వ్యవస్థాపకురాలు తమన్నా రూజ్ గ్రాడ్యుయేట్ల విజయాల పట్ల ఎనలేని గర్వాన్ని వ్యక్తం చేశారు. "ప్రతి విద్యార్థి విశేషమైన ఎదుగుదల మరియు ప్రతిభను ప్రదర్శించారు. వారు అందం పరిశ్రమలో తమదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్న నైపుణ్యం కలిగిన నిపుణులుగా రూపాంతరం చెందడం చాలా బహుమతిగా ఉంది" అని ఆమె అన్నారు. తమన్నా మేకప్ స్టూడియో మరియు అకాడమీలో ప్రో మేకప్ కోర్సు దాని సమగ్ర పాఠ్యాంశాలకు ప్రసిద్ధి చెందింది, ఇది సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని ఆచరణాత్మక శిక్షణతో మిళితం చేస్తుంది. ఈ ప్రోగ్రామ్ పెళ్లి అలంకరణ, సంపాదకీయ లుక్స్, స్పెషల్ ఎఫెక్ట్స్ మరియు మరిన్నింటితో సహా మేకప్ కళాత్మకత యొక్క వివిధ అంశాలను కవర్ చేస్తుంది, పరిశ్రమ యొక్క విభిన్న డిమాండ్‌లను తీర్చడానికి విద్యార్థులు బాగా సిద్ధంగా ఉన్నారని నిర్ధారిస్తుంది. కాన్వొకేషన్ వేడుకలో విద్యార్థుల సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాలను హైలైట్ చేస్తూ వారి పనిని ప్రదర్శించారు. ఈ ఈవెంట్ తరువాతి తరం మేకప్ ఆర్టిస్టులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్న తమన్నా మేకప్ స్టూడియో మరియు అకాడెమీ ద్వారా అందించబడిన శ్రేష్ఠత వారసత్వంలో మరో అధ్యాయాన్ని గుర్తు చేసింది.

# మతాలు, కులాల మధ్యలో వైషమ్యాలు పెంచడమే మోడీ చేసింది

సైఫాబాద్ /మేజర్ న్యూస్ : మతాలు, కులాల మధ్యలో వైషమ్యాలు పెంచడం జాతి సంపదను ప్రయివేట్, కార్పొరేట్ శక్తులకు దారా దత్తంచేయడం. ఇదే 10సంవత్సరాలనుండి ఎన్.డి.ఏ, మోడీ దేశ ప్రజలకు చేసినలనిమేలని భారత జాతీయ లోక్ థల్ పార్టీ. జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు. పుల్లూరు వెంకట్ రాజేశ్వర్ రావు విమర్చించారు. బుధవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మోడీ తిరిగి అధికారం లోకి వొచ్చి నెల రోజులు పూర్తి అయిన సదర్భం పురస్కరించుకొని మాట్లాడుతూ విదేశాల్లో విహరించడం, ఇతర పార్టీలను భయ బ్రాంతు%శ్రీు%కు గురించేయడం తప్ప దేశ ప్రజలకు ఇచ్చిన ఏ హామీ నేటికీ నెరవేర్చలేదన్నారు.లాభల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబాని ఇంతర శక్తులకు దారాదత్తం చేస్తూ ప్రజలను పేదరికం లోకి నెట్టేశారని ఆవేదన వ్యకం చేశారు.దేశంలో రాజ్యాంగం అమలుకు నోచుకోకుండా నూతన నేర చట్టాలు, ఈ.డి, సి.బి. ఐ. తదిత సంస్థల ద్వారా ప్రశ్నించే శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తూ ఒక వర్గాన్ని లక్ష్యం చేసుకుని ప్రజల్లో వైషమ్యాలు పెంచె పాలన దేశంలో కొనసాగడం సిగ్గు చేటన్నారు. ఇప్పడికే దేశ ప్రజల విశ్వాసం కోల్పోయిన మోడీ ఇదే విద మయిన పాలన కోన సాగితే ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకొత్తప్పదని పుల్లూరి హెచ్చరించారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఆత్రం మోతీలాల్ ఆసిపాబాథ్, రాళ్ల చంద్ర శేఖర్, మంచిర్యాల, కొడాటి ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి. తదితరులు పాల్గొన్నారు.



# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రవేట్ కోచింగ్ సెంటర్లు

**▶▶ కోచింగ్ సెంటర్ల మాఫియాను కట్టడి చేయాలి ▶▶ నిరుద్యోగులు స్టడీ సర్కిల్స్‌ను వినియోగించుకోవాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు**




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలని, నిరుద్యోగులు స్టడీ సర్సిల్స్ ను వినియోగించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి సమావేశం బుధవారం హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల ఆగడాలు అధికమయ్యాయని పేర్కొన్నారు.ఒక్కో సెంటర్లలో లెక్కకు మించి ఒకే గదిలో నిరుద్యోగులకు కోచింగ్ ఇస్తున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల నుండి అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నో ఏళ్ళుగా ఉద్యోగ నోటిఫికేషన్ ల కోసం వేచి చూసి పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు చేదు అనుభవాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వేల రూపాయలు కోచింగ్ ల పేరిట వసూళ్లు చేస్తున్నా నిరుద్యోగులకు మెరుగైన సేవలు అందించడంలో విఫలం అవుతున్నారని వాపోయారు. అదే విధంగా నేడు కొన్ని పోటీ పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరుతున్నారని, అయితే మెజారిటీ అభ్యర్థుల నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరారు.కానీ, కొన్ని కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు నిరుద్యోగులను పావులుగా వాడుకుని వారి భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టి వేయడానికి కుటిల నీచ పద్ధతులను ఎంచుకుంటున్నారని వాటి పట్ల నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఉన్న స్టడీ సర్కిల్స్ ను వినియోగించుకోవాలని వారు వెల్లడించారు.ఈ స్టడీ సర్కిల్స్ లో ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేస్తున్నారన్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లింగం రవి, వెంకటేశ్వర్లు, బిజ్జ శ్రీనివాసులు, సత్య ప్రసాద్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే జవహర్‌నగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**★ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్**

**★ఎన్టీఆర్ చౌరస్తాలో రూ 3 లక్షలతో సీసీరోడ్ పనులు ప్రారంభం**





జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్‌నగర్ కార్పోరేషన్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పట్టణ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. జవహర్‌నగర్‌లోని చెన్నాపూర్ ఎన్టీఆర్ కూడలీలో సీసీరోడ్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ...బీటీ రోడ్ గుంతలుపడడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 3 లక్షల వ్యయంతో సీసీరోడ్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలను సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తున్నామన్నారు. జవహర్‌నగర్ అభివృద్దే తన లక్ష్యమని తెలియజేశారు. 28 డివిజన్‌లను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మేడ్చల్ జిల్లాలోనే జవహర్‌నగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఉద్యమకారులు సింగన్న బాలరాజ్‌పటేల్ ప్రజాప్రతినిధులకు శాలువలు కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు యువరాజ్, కుతాడి సాయికుమార్, జమాల్‌పూర్ నవీన్, పల్లపు రవి, శారధమనోధర్‌రెడ్డి, బింగి లావణ్యసతీష్‌గౌడ్, చింతల ప్రేమలశ్రీనివాస్, మేక లలితయాదవ్, నాయకులు నాగేష్, ఉమర్, విష్ణు వడ్డెర తదితరులు పాల్గోన్నారు.

# ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

● కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కలిసిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు ● ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్(ఎన్ హెచ్ ఎం) పనిచేయుచున్న దాదావు 17వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని తెలంగాణ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ ఆర్.వీ.కర్ణన్ ను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తాము బుధవారం నుండి చేయ తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జీతాలు ప్రతినెలా 5 వ తేదీ లోపు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పి.ఆర్.సి సందర్భంగా రావలసిన ఏడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ నరసింహ వారికి వినతిపత్రంలో తెలియజేశారు.

జాతీయ ఆరోగ్య మిషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... 510 జీవోలో అన్యా జరిగిన వారందరికీ న్యాయం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగుల బాలసుబ్రమణ్యం , రాష్ట్ర ఎన్ హెచ్ ఉపాధ్యక్షులు సరికొండ సురేష్ గౌడ్ , ఆయుష్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .శ్రీనివాస్ , లోకేష్ , న్యూట్రిషన్ కౌన్సిలర్ గణేష్, జ్యోతి, వరలక్ష్మి, టీ.బీ. అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు...

## గుర్రపుడెక్క తొలగింపు పనులు వేగవంతం చేయాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చెరువులో పెరిగిన గుర్రవు డెక్క తొలిగింవు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంటమాలజీ అధికారులను శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదేశించారు.బుధవారం చాకలి చెరువులో పేరుకుపోయిన గుర్రవు డెక్క తొలిగింవు ప్రక్రియను బుధవారం ఎంటమాలజీ అధికారి ఏఈ కిరణ్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గుర్రవు డెక్క పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృాఎద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. దోమల నివారణకు ఒకవైవు చర్యలు తీసుకుంటూనే మరోవైవు గుర్రవుడెక్క తొలిగింవు పనులను నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ రాగం తెలిపారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతలను పరిశుభ్రంగా ఉంటె ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ రాకుండా నివారించ వచ్చని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**సీసీ రోడ్డు పరిశీలించిన కార్పొరేటర్..** అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదర్శ నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు.సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు కార్పరేటర్ రాగం సూచించారు.

# రహదారులపై ఆక్రమణలను తొలగించాలి

## ట్రాఫిక్ సవ్యంగా సాగేలా పటిష్ఠ చర్యలు....జోనల్ కమిషనర్ ఉపేంద్ర రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఐటీ ప్రాంతంలో వాహనాల రద్దీని దృాఎష్టిలో పెట్టుకుని ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేంద్రరెడ్డి స్పష్టం చేసారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగేలా రహదారులపై ఎటువంటి ఆక్రమణలున్నా తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని జేఎన్టీయూ హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ నుంచి సైబర్ టవర్స్ ఫ్లై ఓవర్ వరకు రహదారిని సైబరాబాద్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తో కలిసి జడ్సీ ఉపేందర్రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం స్మైల్ డెంటల్ హాస్పటల్, ఎన్ కన్వెన్షన్ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్సీ ఉపేందర్రెడ్డి మాట్లాడుతూ ఐటీ కంపెనీలకు నిత్యం లక్షలాది వాహనాల రాకపోకలు సాగిస్తున్నందున కీలకమైన ఈ రహదారిని విస్తరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగేలా రహదారులపై నెలకొన్న ఆక్రమణల తొలగింపులపై కఠినంగా వ్యవహరిస్తామని జడ్సీ పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్ నుంచి స్మైల్ డెంటల్ దవాఖాన వరకు రహదారి విస్తరణకు మార్కింగ్స్ చేపట్టాలని సూచించారు. రహదారి విస్తరణ సమయంలో చెట్లు దెబ్బతినకుండా ఇతర ప్రాంతాలకు తరలించాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్, జీహెచ్ఎంసీ విభాగాలు సమన్వయంతో పని చేయటం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు.రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్థంబాలను దూరంగా తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ వంశీకృాఎష్ణ, ఎస్ఈ శంకర్, ఈఈ రాజు, ఏసీపీ, ఇతర అధికారులున్నారు.

## హరితహారం కార్యక్రమంలో చెట్లను నాటిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ గోల్కొండలోని ప్రభుత్వ బి.జె.ఆర్. కాలేజీలో బల్దియా కార్వాన్ సర్కిల్ డి.సి.,స్థానిక కార్పొరేటర్ల,కళాశాల విద్యార్థులతోకల్సి ప్రత్యేకంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నసీరుద్దీన్,హారూన్ ఫర్హాన్,అమీరుద్దీన్, అజీజ్ పఠాన్‌తోపాటు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జంగా రాఘవరెడ్డి బాధ్యతల స్వీకరణోత్సవం

హాజరైన మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రేవూరి, సిరిసిల్ల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గా జంగా రాఘవరెడ్డి బుధవారం బషీర్ బాగ్ పరిశ్రమల భవన్లో అట్టహాసంగా అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో పరిశ్రమ భవన్ కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా జిల్లాలోని రైతులందరికీ న్యాయం చేశానని, అదేవిధంగా బ్యాంకు అభివృాఎద్ధికి కూడా కృాఎషి చేశానన్నారు. కార్పొరేషన్ పదవిని కూడా అందరికీ ఉపయోగపడేలా చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు ఇచ్చినటువంటి అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తమ శాఖ అభివృాఎద్ధికి ఎల్లవేళలా కృాఎషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు కృాఎతజ్ఞతలు తెలిపారు.

## గోల్కొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మంగళవారం గోల్కొండలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తోకల్సి వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యం గురించి, మందుల నిల్వ,కొరత గురించి,డెంగ్యూ వ్యాధి పరీక్షలకు సంబంధించి కిట్ల గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగితెలుసుకున్నారు. బస్తీ దవాఖానాలనుకూడ ఆయన సందర్శించారు.

## జూబ్లీహిల్స్ శ్రీచైతన్యలో ఘనంగా 'గ్రీన్ ఇండియా'





హైదరాబాద్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్‌లోని శ్రీచైతన్య సిబిఎస్ఇ పాఠశాలలో 'గ్రీన్ ఇండియా' కార్యక్రమం ఘనంగా జరిగింది. మొక్కల పెంపకం–పరిరక్షణ నేపథ్యంగా సాగిన ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరోష పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపక ఆవశ్యకత ఎంతైనా ఉందని పచ్చదనంతో ప్రతి ఇల్లు, పాఠశాల ఆవరణలు కళకళలాడాలని, విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత, చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించుకుంటారని తెలియజేశారు. 'స్మార్ట్ లివింగ్' కార్యక్రమం క్రింద చేపట్టిన ఈ గ్రీన్ ఇండియా కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ర్యాలీగా రావడం ముదావహమని ఆమె కొనియాడారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలు ఉత్తేజిత కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఏకపాత్రాభినయం, వ్యాస రచన, చిత్ర లేఖనం, పోస్టర్ తయారీ కార్యక్రమాలకు దగ్గర ఉండి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ, కోఆర్డినేటర్, డీన్, సివిల్స్, ఐపిఎల్, సి/ఎం, టెన్త్ ఇన్‌చార్జి సిసిఏ ఇన్‌చార్జులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఉద్యమాలతోనే ప్రభుత్వాలు దిగివస్తాయి...

▶▶ మిలిటెంట్ ఉద్యమాలకు బీసీలు సిద్ధం కావాలి ▶▶ చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి ▶▶ రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలి ▶▶ బీసీల కుల గణన చేపట్టాలి ▶▶ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతంకు పెంచాలి ▶▶ బీసీ మేధో మదన సదస్సులో తీర్మానం ▶▶ అగ్రకుల నాయకత్వాలను తూర్పారబట్టిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉద్యమాలతోనే ప్రభుత్వాలు దిగివస్తాయని, తెలంగాణ కోసం ఉద్యమాలు చేసిన బీసీలు రాజ్యాధికారం కోసం కూడా మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో మరాఠీలు, గుజరాత్ లో పటేల్లు, రాజస్థాన్లో గుజ్జర్లు ,జాట్ ల మాదిరిగా తెలంగాణలో బీసీలు హక్కుల కోసం కొట్లాడాలని అన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బుధవారం సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ , రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షతన బిసి మేధో మదన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, పలు యూనివర్సిటీల నుండి ప్రొఫెసర్లు 28 బీసీ సంఘాలు 36 కుల సంఘాలు 48 ఉద్యోగ సంఘాలు మరియు 33 జిల్లాల నుంచి బీసీ సంఘాల నాయకులు హాజరైనారు. ఇరువురి నేతలను గజమాలతో బీసీ నాయకులు ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... బీసీలు ఎప్పుడైతే మిడిల్టెంట్ ఉద్యమాలు చేపడతారో, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా గణన లో బీసీ కులగన కూడా చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్లను 34 శాతం నుండి 42 శాతం కు పెంచాలని చెప్పారు. బీసీ ఉద్యోగుల ప్రమోషన్లలో రాజ్యాంగ సవరణ కల్పించాలని ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు అసెంబ్లీ ,పార్లమెంటు సీట్లను 100% పెంచాలని ఇలా పెంచిన సీట్లను అసెంబ్లీ పార్లమెంటు గడప తొక్కని బీసీ కులాల వారికి నామినేటెడ్ పద్ధతిన ఇవ్వాలని అన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు.వీరి అభివృద్ధికి, విద్యాభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించి ప్రత్యేకంగా కిందిస్థాయిలో స్కాలర్షిప్లు ,ఫీజుల రియంబర్స్మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ పొందే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ భద్రత కల్పించడానికి బీసీ యాక్ట్ ను తీసుకురావాలని కోరారు. బీసీల విద్యా ,ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలని అన్నారు .రాష్ట్రంలో, కేంద్రంలో విద్యా ,ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27% నుంచి 56% కు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీ ఎస్సీ, ఎస్టీలకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాల లో ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలన్నారు. కేంద్ర స్థాయిలో రెండు లక్షల కోట్ల బడ్జెట్తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని స్పష్టం చేశారు. అనంతరం వి హనుమంతరావు మాట్లాడుతూ... బీసీలలో ఐక్యత కొరవడినందున రాజ్యాధికారంలో వాటా దక్కటం లేదని తెలిపారు. బీసీ కోటాలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన తను బీసీల మధ్య సఖ్యత లేకనే దూరమైనది అన్నారు. సోనియా గాంధీ చలవతోనే ఐఐటి, ఐఐఎంలలో ఓబీసీ రిజర్వేషన్లు సాధించామని గుర్తు చేశారు. ప్రజలలో మార్పు రావాలని, ఓటును అమ్ముకుంటే ప్రభుత్వాలను ప్రశ్నించలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్, గురిగ మల్లేష్ యాదవ్, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ సత్యం, వేముల రామకృష్ణ, కోలా జనార్ధన్, లక్ష్మణ్ యాదవ్ ,శ్రీనివాస్, జగన్నాథ్ ,అనంతయ్య, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బాలాజీ నగర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్ ను గౌతమ్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా లతో కలసి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. తరువాత ఆరోగ్య పరిస్థితి వివరాలు డ్యూటీ డాక్టర్ ని అడిగి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్కి తెలియజేసారు.

## రాజ్యాంగాన్ని, దేశ ప్రజల హక్కులు కాల రాయడమే మోడీ ధ్యేయం



సైఫాబాద్/మేజర్ న్యూస్ : రాజంగాన్ని, దేశ ప్రజల హక్కులు కాల రాయడమే ధ్యేయం గా పని చేస్తున్న ఆర్ ఎస్ ఎస్ కనుసన్నల్లో నూతన నేర చట్టాల పేరుతో మోడీ ప్రభుత్వం దేశ ప్రజల జీవించే, ప్రశ్నించే హక్కులను సమూలంగా రూపు మాపే ప్రయత్నం అడ్డుకోకపోతే పౌర హక్కులకు కాలం చెల్లినట్టేనని దళిత బహుజ పార్టీ, తెలంగాణ రాష్ట్ర. కార్యనిర్వాహక అధ్యక్షులు గా నూతంగా ఎన్నిక అయిన నక్కా రాజేందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్ పార్టీ కేంద్రం కార్యాలయంలో హన్మకొండ. జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు.కుల. వివిధ దళిత సంఘాలలో రాష్ట్ర స్థాయిలో పనిచేసిన నక్కా రాజేంద్ర రావు ను దళిత బహుజన పార్టీ %ణదీూ% తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గా నియమించడం జరిగిందని.పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ నియామకం ఉత్తరువును ఆయనకు పంపించడం జరిగింది.ఇందిలో భాగంగా ఎస్సీ. ఎస్టీ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం వివిధ స్థాయిల్లో ఉద్యమం చేసి బాధితుల పక్షాన నిలబడినందుకు పార్టీ లో సముచిత గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ లో దళిత బహుజన జాతులను పొలిటికల్ పవర్ సాధన కోసం బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ ఆలోచన విధానం లో ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ సామాజిక వర్గాల జీవన. ఆర్థిక. అభివృద్ధి కోసం రాజ్యాంగ హక్కుల సాధన. రక్షణ కోసం రాజేంద్రరావు కృషి చేస్తారని.. బాధితుల పక్షం న రాజ్యాధికారం పోరాటం రాజేందర్ చేస్తారని పార్టీ జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ ఆశభావం వ్యక్తం చేసారు.అదేవిధంగా పార్టీ మండలం. నియోజకవర్గం. జిల్లా. నగర పార్టీ శాఖలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వచ్చే నెలలోహన్మకొండ.వరంగల్ రూరల్ జిల్లా ల పార్టీ సదస్సును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని రాజేంద్రరావుకు అందించడం జరిగింది.

## కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను సందర్శించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ పురం లో బస్తీ దవఖానపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో 40 లక్షల నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఏ ఈ పవన్ తో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఒకే హాల్లో ఉర్దూ మీడియం తెలుగు మీడియం ఉండడం వల్ల పిల్లలకి చదువుకోడానికి ఇబ్బంది కలుగుతుందని పై ఫ్లోర్ కూడా వేసి ఉర్దూ మీడియం తెలుగు మీడియం విరివిగా క్లాసులు తీసుకునే విధంగా కమ్యూనిటీ హాల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బస్తీ దవాఖాన కు కూడా రోజుకు దాదాపు 100 మంది ప్రజలు వారు హెల్త్ చెకప్ గాని టాబ్లెట్లు కొరకు రావడం జరుగుతుందని డాక్టర్లతో చర్చించారు. అభివృద్ధి విషయంలో కానీ ,సంక్షేమ విషయంలో కానీ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల కష్టాలు తీరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌస్, శౌకత్, ఇమ్రాన్, సలీం, అన్వర్, కైసర్, అస్మాత్ , సంతోష్ పాల్గొన్నారు.

## దాసు పైలాపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

### బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : రాచకొండ పరదిలో ఎల్బీనగర్ డిప్యూటీ కమీషనర్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ కి తెలంగాణ బ్రహణ సేవా సంఘ సమైక్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రము అందించారు.ఆంధ్రప్రదేశ్ పార్వతి పురానికి చెందిన దాసు పైలా అనే వ్యక్తి పేస్ బుక్ మాధ్యమము (దాసు పైల ఐడి) ద్వార బ్రాహ్మణ సమాజాన్ని బ్రాహ్మణులను అనుచిత వ్యాఖ్యలతో పరుష పదజాలముతో మాట్లాడడం వ్రాయడం చేస్తూ బ్రాహ్మణులను వైశ్య లకు పుట్టిన వారుగా మేము చెప్పలేని వ్యాఖ్యలు బ్రాహ్మణులను దుశించడం చేస్తున్నాడనీ వినతి పత్రంలో పొందుపరిచారు.ఈయన మాట్లాడే మాటలకి బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతిన్ టున్నాయని, వీటి వల్ల శాంతి బధ్రతలు దెబ్బతినె ల బ్రాహనులను రెచ్చ కొడుతున్నాడని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రీజినల్ సెక్రటరి వక్కలంక శ్రీనివాస్ రావు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి జయ తులసి, హైదరాబాద్ ఉపాధ్యక్షులు బనిగిరి నాగరాజ్, కోశాధికారి రఘు నందన్, కార్యవర్గ సభ్యులు రమణారావు,నెప్పాలి శశి లు సంయుక్తంగా ప్రకటించారు.దాస్ పైలా మీద చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ ని కోరారు.

## 'శ్రీఆకాంక్ష' ..బాలల కూచిపూడి నృత్య ప్రదర్శన...!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః 'అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి' –శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శృంగేరి శంకరమఠంలో బాలల కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు. శ్రీవాణి నృత్యనికేతన్, నంది కళాక్షేత్ర సంస్థ ల బాలలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యప్రదర్శన విశేసంగా అలరించింది. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్రావు, రఘుశ్రీ, గురునాథశర్మ, ప్రసన్న, రత్నమాల అతిథులుగా పాల్గొన్నారు.

## పెండ్యాలకు సువర్ణ కంకణ ప్రదానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్కు చెందిన ప్రముఖ జ్యోతిష్కులు పెండ్యాల సూర్య నారాయణ శర్మ కు సువర్ణ కంకణ లభించింది. హబ్సిగూడ లో గల కినారా గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో విశ్వజ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యం లో జరిగిన వైదిక జ్యోతిష సమ్మేళనం లో ఈ సత్కారం జరిగింది. ఇటీవల ఢిల్లీ లో జరిగిన ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ (ఐ.వి.ఏ.ఎఫ్) ఆధ్వర్యం లో నిర్వహించిన అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనంలో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు . ఈ కార్యక్రమంలో, ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, పుచ్చా శ్రీనివాస రావు, పాలపర్తి శ్రీకాంత శర్మ, కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి ఎల్. వి. సుబ్రహ్మణ్యం, వేములవాడ ప్రధాన అర్చకులు శ్రీ చంద్రగిరి శరత్ కుమార్ శర్మ, నిర్వాహకులు దాగం విశ్వనాథ్ పాల్గొన్నారు.

# ఘనంగా టీఎన్జీవోస్‌యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టీఎన్జీవోస్‌యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ ముజీబ్ 52వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం నాంపల్లిలోని కేంద్ర సంఘం ప్రధాన కార్యాలయంలో డా. ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ జన్మదినోత్సవ వేడుకలు కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అదేవిధంగా హైదరాబాద్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలోకూడ మధ్యాహ్నం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె.ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలోగల అమ్మవారి ఆలయంలో యూనియన్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేగాక నాంపల్లిలోని చారిత్రాత్మకమైన హజ్రత్ యూసుఫేన్ బాబా దర్గాలో చాదర్ సమర్పణ కార్యక్రమం అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నాంపల్లిలోని డాన్ బాస్కో అనాధ శరణాలయంలో దైవ ప్రార్థన అనంతరం చిన్నారులకు భోజనంతోపాటు నెల రోజులకు సరిపడేవిధంగా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు,వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు,ప్రాథమిక సభ్యుల సమక్షంలో ప్రత్యేకంగా కేక్‌ను కటింగ్ చేసి,అందరికి తినిపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,జె.బాల్‌రాజ్,ఉమర్‌ఖాన్,కె.శ్రీనివాస్,నరేష్‌కుమార్,ఖాలీద్,వైదిక్,శ్రీధర్,సుజాత, గీత,ప్రభాకర్, జానకి, కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు,కొండల్‌రెడ్డి, జిల్లా పి.ఆర్.ఓ. సయ్యద్ జాంగీర్,మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా షరీఫ్, మిత్రులు ఉస్మాని అలీ,రామకృష్ణారెడ్డి,రోహిత్, రాజేంద్రనగర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతోపాటు సుమారు 60 యూనిట్‌ల అధ్యక్ష,కార్యదర్శులు ,ప్రాథమిక సభ్యులు పాల్గొని, ప్రత్యేకంగా ముజీబ్‌హుస్సేనీనికల్సి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాద్ బేగంపేట్ టూరిజం ప్లాజాలో టూర్ టైమ్స్ కస్టమర్ సెంటర్ ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారత దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, ఆధ్మాత్మిక కేంద్రాలను కలుపుతూ రైల్వే మంత్రిత్వ శాఖ భారత్ గౌరవ్ రైల్ ను ప్రవేశపెట్టింది. డిమాండ్ ను బట్టి తీర్థయాత్రలు, పర్యాటక ప్రాంతాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ లో రైళ్ళను నడుపుతోంది. భారత్ గౌరవ్ రైల్ టూర్ టైమ్స్, సౌత్ స్టార్ లైన్ తో కలిసి కస్టమర్ కేర్ సెంటర్ ను ప్రారంభించింది. హైదరాబాద్ బేగంపేట్ టూరింజ ప్లాజాలో ఏర్పాటు చేసిన భారత్ గౌరవ్ రైలు కస్టమర్ కేర్ సెంటర్ ను సౌత్ హెడ్ రమేశ్ అయ్యంగార్ ప్రారంబించారు, యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ కిషన్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఆగస్టు 7 నుండి ప్రారంభమయ్యే భారత్ గౌరవ్ రైళ్ల ప్రయోజనాలను ఆస్వాదించడానికి తెలంగాణలోని పర్యాటకులను అనుమతిస్తుంది. రాష్ట్రంలో టెంపుల్ సర్క్యూట్ను నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు టెంపుల్ టూరిజంతో కలిసి పనిచేయాలని కంపెనీ ప్రతిపాదించింది.ఆగస్ట్ 7న నాగ పంచమి స్పెషల్, శ్రీలంక రామాయణ యాత్ర, నిష్కలంక్ మహాదేవ్ సీ టెంపుల్తో కూడిన పంచ ద్వారక, పంచ జ్యోతిర్లింగ, చార్థామ్ యాత్ర, మహాలయ పక్ష మోక్ష స్థల యాత్ర, వియత్నాం మరియు కంబోడియా పర్యటనలు, దీపావళి గంగా స్నాన్ స్పెషల్, మరియు రాయల్ రాజస్థాన్ టూర్లు షెడ్యూల్ చేయబడిన నిష్క్రమణలలో ఉన్నాయి. 1ఏసి, 2ఏసీ , 3ఏసీ మరియు స్లీపర్ క్లాస్తో సహా అనేక రకాల కోచ్ ఎంపికలు వంటి అనేక ప్రయోజనాలను ప్రయాణికులు పొందవచ్చునీ వారు రైలులో మరియు వెలుపల రుచికరమైన దక్షిణ భారతీయ వంటకాలకు కూడా అందుబాటు లో వుంచుతారని తెలిపారు . ఆన్బోర్డ్ పి. ఏ సిస్టమ్లు మరియు సి .సి.టి.వి కెమెరాలు భద్రత మరియు కమ్యూనికేషన్ను నిర్ధారిస్తాయి. సమగ్ర ప్రయాణ బీమా ఆందోళన లేని ప్రయాణాన్ని అందిస్తుంది. ప్యాకేజీలో ఎంపిక చేసిన హోటల్లు మరియు సందర్శనా స్థలాలు కూడా ఉన్నాయి. అంకితమైన కోచ్ మేనేజర్లు మరియు భద్రతా సిబ్బంది సురక్షితమైన ప్రయాణాన్ని అందించడం తో పాటు అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయనీ నిర్వాహకులు తెలిపారు.

# ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్. బోర్డు జి .జి ఇంజనీరింగ్ లిమిటెడ్‌తో విలీన పథకానికి ఆమోదం

Integra Essentia Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ (బదిలీ కంపెనీ) మరియు జి జి ఇంజనీరింగ్ లిమిటెడ్ (బదిలీ కంపెనీ) సమ్మేళన పథకానికి డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపిందని ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ వెల్లడించింది . ఈ పథకం బి.ఎస్.ఈ లిమిటెడ్ , నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా , నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ , షేర్ హోల్డర్ల ఆమోదానికి లోబడి ఉంటుందనీ మరియు కంపెనీలు మరియు ఇతర నిర్దిష్ట సెక్టోరల్ రెగ్యులేటర్(లు) రెండింటికి రుణదాతలు, ఏదైనా ఉంటే వాటికి అనుగుణం గా ఉంటుంది అని అన్నారు. జి .జి ఇంజనీరింగ్ లిమిటెడ్. ట్రాన్స్ఫరర్ కంపెనీ, ఉన్నతమైన మౌలిక సదుపాయాల వ్యాపారంలో ఉంది నిర్మాణాత్మక స్టీల్, మరియు మౌలిక సదుపాయాలు, నిర్మాణం, మెగా ప్రాజెక్టు, ఆధునిక భవనాలు, ఎత్తన నివాస మరియు వాణిజ్య వంటి వివిధ పరిశ్రమలలో విభిన్న అనువర్తనాల కోసం ఉపయోగించే ఇంజనీరింగ్ ఉత్పత్తుల ప్రాజెక్టులు, ఇంజినీరింగ్ సెటప్ల ఇతర్రతా. ఈ విలీనం ట్రాన్స్ఫరీ కంపెనీ యొక్క ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగాన్ని మెరుగుపరుస్తుంది మరియు బలోపేతం చేస్తుంది, దాని కార్యాచరణ సామర్థ్యాలను మరియు మార్కెట్ పోటీతత్వాన్ని మెరుగుపరుస్తుంది. ఇది సంయుక్త ఉత్పత్తి సమర్పణలను మెరుగుపరచడం మరియు స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా కస్టమర్ బేస్ను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిపాదిత సమ్మేళనం బదిలీదారు మరియు బదిలీ చేయబడిన కంపెనీలకు ఆర్థిక విలువను సృష్టిస్తుందని భావిస్తున్నారు. ట్రాన్స్ఫరర్ కంపెనీ షేర్హోల్డర్లు తగ్గిన ఫైనాన్స్ ఖర్చులు, మెరుగైన లాభదాయకత మరియు వ్యాపార వృద్ధికి నిధుల కోసం అదనపు వనరుల నుండి ప్రయోజనం పొందుతారు. వ్యాపార విస్తరణ ద్వారా ట్రాన్స్ఫర్ కంపెనీ షేర్హోల్డర్లు ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు. రెండు కంపెనీల వాటాదారులు వ్యాపార సినర్జీలు, వ్యయ పొదుపులు, తగ్గిన అడ్మినిస్ట్రేటివ్/ఆపరేటింగ్ ఖర్చులు మరియు విలీన సంస్థ యొక్క మెరుగైన ఆర్థిక పనితీరు ద్వారా సృష్టించబడిన పెరిగిన విలువ నుండి ప్రయోజనం పొందే అవకాశం ఉందనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు.

# గుడులకు బోనాల నిధులను పెంచండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లోని గుడులకు నిధులు పెంచాలని కోరుతూ హైదరాబాదు జిల్లా ఇన్చార్జి , బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కార్పోరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆషాడ మాసంలో వచ్చే బోనాలను ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారు. అమ్మవారి గుడు ల వద్ద ఏర్పాట్లను సౌకర్యవంతంగా చేయాల్సి ఉన్నందున నిధులు పెంచాలని కోరామన్నారు. డివిజన్లో బోనాలను అత్యంత వైభవంగా కులమతాలకు అతీతంగా జరుపుకుంటారని అన్నారు. కనుక ప్రభుత్వం నుంచి తమకు నిధులు పెంచితే మరిన్ని సౌకర్యాలను కల్పించి బోనాలను వైభవంగా ప్రజలు జరుపుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, చైతన్య పాల్గొన్నారు.

# రహదారులు పరిశుభ్రంగా ఉండాలి

## అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ ఉపేంద్రరెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : రహదారులను శుభ్రం చేసే విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి సూచించారు. వ్యర్థాలను వెంట వెంటనే తొలగించాలని అందులో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బయో డైవర్సిటీ, కొత్తగూడ కూడళ్లు, రాడిసన్ హోటల్ రోడ్, రోలింగ్ హిల్స్, మజీద్ బండ, కొండాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాలలో జడ్సీ ఉపేందర్రెడ్డి బుధవారం పర్యటించి పారిశుద్ధ్య పనులతో పాటు రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడళ్ల నిర్వహణను మరింతగా మెరుగు పరచాలని, రహదారుల పక్కన ఇసుక మట్టి పేరుకొనకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సూచించారు. సర్కిల్లో డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు పర్యవేక్షక అధికారులు రోజువారీ పారిశుద్ధ్య పనులను పరిశీలించాలని, ఎటువంటి లోటు ఉన్నా తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడ కూడలిలో ఏఎంబీ మాల్ రోడ్లో రహదారిపై ఉన్న ఎత్తు పల్లాలను తక్షణమే సరి చేయాలని సూచించారు. జడ్సీ వెంట ఇతర అధికారులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోనీ తిరుమలనగర్ మున్సిపల్ గ్రౌండ్లో , ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ లు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సంక్షేమ సంఘ నాయకులు మల్లేశ్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు ,నాయకులు శ్రీనివాస రావు, మురళీకృష్ణ, రంగసాయి, చారి, కరుణాకర్ స్థానిక నాయకులు, గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలరాజు, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూటల్ తాజ్ కృష్ణలో గ్రాండ్‌గా ప్రారంభమైన సూత్రా ఎగ్జిబిషన్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: రానున్న రాఖీ తీజ్ సీజన్ సందర్భంగా బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్ కృష్ణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సూత్రా ఎగ్జిబిషన్‌ను మిస్ గ్రాండ్ ఇండియా 2022 ప్రాచీ నాగ పాల్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయతలు, ఆధునిక ఫ్యాషన్ల ప్రతిబింబించు వస్త్రాలు, వివిధ ఉపకారణాలు ప్రదర్శిస్తునలో ఉంచడం అభినందనీయమన్నారు. రాఖీ తీజ్ కొరకు ప్రత్యేకమైన ఫ్యాషన్ దుస్తులు, పండుగ దుస్తులు, ప్రత్యేక సేకరణలు , డిజైనర్ దుస్తులు, ఆభరణాలు, ఉపకరణాలు వంటివి ఎన్నెన్నో సూత్రా ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో అన్మోల్ జ్యువెల్స్, స్వయంవర్, ఓరట్, ఆరంభ్ కోల్కతా, బాబీ క్రియేషన్ , సిమ్రాన్ దామ్రా, క్రియేటివ్ హబ్, ముంబై కోచర్, హోమ్ కంఫర్ట్, శ్రీదా చీరలు, ఫ్యాన్సీ కుర్తీ, బృందా, మీ గ్లామ్ వరల్డ్, లాబెల్లాజ్, అస్సాం చేనేత తదితర సంస్థలు తమ ఉత్పత్తులు అందుబాటులో ఉంచాయి. **సూత్ర ఎగ్జిబిషన్ చైర్మన్ ఉమేష్ మాట్లాడుతూ.** రాఖీ తీజ్ ప్రత్యేక సూత్ర ప్రదర్శనను బుధవారం నుండి 12వ తేదీ శుక్రవారం వరకు నిర్వహిస్తున్నామన్నారు. డిజైనింగ్, ఫ్యాషన్ యాక్సెసరీస్, గృహ అలంకరణ సామగ్రి, ఫర్నిషింగ్, కానుకలు , కళాఖండాలు వంటి అనేక ఉత్పత్తులు, వందలాది టాప్ డిజైనింగ్ లైఫ్ స్టైల్ ఐడియాలతో సూత్ర ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

# తుప్పు నిరోధక స్టీల్ తయారీలో అగ్రగామిగా ఏఆర్ఎస్ టిఎంటి బార్‌లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దక్షిణ టిఎంటి బార్ల మార్కెట్‌లో సంచలనాత్మక అభివృద్ధిలో ఏఆర్ఎస్ స్టీల్స్ రిటైల్ విభాగంలో తన కొత్త తుప్పు నిరోధక స్టీల్ (సీ ఆర్ఎస్) తయారీలో అగ్రగామిగా నిలుస్తున్నట్టు ఆ సంస్థ డైరెక్టర్ అశ్విన్ కుమార్ భాటియా వెల్లడించారు. తమ నూతన స్టీల్ ఉత్పత్తుల ప్రచారానికి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రాహుల్ ద్రావిడతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఏఆర్ఎస్ స్టీల్స్ వాల్యూమ్, బ్రాండ్ కీర్తి, నాణ్యత ప్రమాణాల పరంగా ఉత్తర తమిళనాడు మార్కెట్లలో తిరుగులేని మార్కెట్ లీడర్ గా పేరుగాంచిందని, 46 ఏళ్ల ఏఆర్ఎస్ గ్రూప్ దక్షిణాదిలో నిజమైన 550 డీ నాణ్యమైన స్టీల్‌ను విడుదల చేసిన మొదటి సంస్థని తెలిపారు. కంపెనీ తమ తయారీ ప్రక్రియలో అంతర్నిర్మిత నాణ్యతా పరీక్షలను కలిగి ఉందని, ఇది స్విట్జర్లాండ్‌లోని సొసైటీ జెనరల్ డి సర్వైలెన్స్ (ఎస్జిఎస్)చే నిర్వహించబడుతుందన్నారు. ఇది ప్రతి బ్యాచ్ స్టీల్‌కు ప్రామాణికమైన ధృవీకరణను అందిస్తుందన్నారు. క్యూఆర్-కోడ్ ఆధారిత నాణ్యత పర్యవేక్షణను ప్రవేశపెట్టడం ద్వారా తుది-వినియోగదారులు స్టీల్‌ను కొనుగోలు చేసే విధానాన్ని మేము మార్చామన్నారు. ఇది కాకుండా ఆన్-సైట్ స్పెక్ట్రో టెస్టింగ్ కోసం తాము స్టీల్ పెట్రోల్ టెక్ వ్యాన్లను కలిగి ఉన్నామన్నారు. నో ద ట్రూత్ ప్రచారంతో టిఎంటి బార్లను కొనుగోలు చేసే ముందు పరీక్ష నివేదికలను తనిఖీ చేసి స్టీల్ కొనుగోలు చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేసామన్నారు. ప్రచారానికి కొనసాగింపుగా, రాహుల్ ద్రవిడ్ ఏఆర్ఎస్ స్టీల్కు బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తారని సంస్థ మరో డైరెక్టర్ రాజేష్ భాటియా చెప్పారు.



## థాయ్‌లాండ్‌లోని బయో ఫార్మాస్యూటికల్స్ కోసం గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్‌లో ప్రసంగించడానికి ఆహ్వానించబడ్డ సిటీ ప్రముఖ పారిశ్రామికవేత్త చక్రవర్తి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సౌత్ ఈస్ట్ ఆసియా థాయ్‌లాండ్‌లోని బయో ఫార్మాస్యూటికల్స్ కోసం పారిశ్రామిక ఫోరమ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్‌లో ప్రసంగించడానికి నగర పరిశ్రమలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చక్రవర్తి ఆహ్వానించబడ్డారు. సౌత్ ఈస్ట్ ఆసియా 2024 అనేది ఆగ్నేయాసియాలోని ఫార్మాస్యూటికల్ పరిశ్రమలోని వ్యక్తుల కోసం ఒక సమావేశ వేదిక.బయోటెక్నాలజీని ప్రోత్సహించడంలో అకాడెమియా ఇండస్ట్రీ పరస్పర చర్యల పాత్ర, బయోటెక్నాలజీలో ట్రెండ్స్: ఎమర్జింగ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ కోసం రీకాంబినెంట్ న్యూట్రలైజింగ్ యాంటీబాడీస్ టెస్టింగ్ (బయోటెక్నాలజీని ప్రోత్సహించడం, బయోటెక్నాలజీలో పోకడలు : ఉద్భవిస్తున్న అంటు వ్యాధులు కోసం రీకాంబినెంట్ అనగా రసాయనిక చర్యతో మరల చేయుట, న్యూట్రలైజింగ్ యాంటీబాడీస్ పరీక్ష) అనే అంశంపై ఆయన మాట్లాడారు.బయోటెక్నాలజీ వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలలో, ఈ రంగంలోని కొన్ని పోకడల గురించి మాట్లాడారు. ప్రెసిషన్ మెడిసిన్ (వ్యక్తిగత జన్యుశాస్త్రం ఆధారంగా చికిత్సలు); జన్యు సవరణ (సంభావ్య నివారణలు మరియు వ్యాధి నివారణ కోసం ఖచ్చితమైన సవరణ); ఇమ్యునోథెరపీ: (క్యాన్సర్‌ను ఎదుర్కోవడానికి రోగనిరోధక వ్యవస్థను ఉపయోగించడం),పునరుత్పత్తి ఔషధం (మూలకణాలు, ఇంజనీరింగ్తో కణజాలాలు, అవయవాలను మరమ్మతు చేయడం); పంట మెరుగుదల: (తక్కువ పర్యావరణ ప్రభావంతో స్థితిస్థాపకంగా, అధిక దిగుబడినిచ్చే పంటలను సృష్టించడం) ఇవి వైద్య, బయోటెక్నాలజీ రంగంలో వస్తున్న పోకడలగురించి వివరించారు.

ప్రత్యామ్నాయ ప్రోటీన్లు: స్థిరమైన మొక్కల ఆధారిత, కల్చర్ చేసిన మాంసాలను అభివృద్ధి చేయడం) అనే అంశాలు సెషన్‌లో చర్చించబడ్డాయి.

విద్య సంస్థలు, పరిశ్రమల మధ్య సయోధ్య, సహకారం గురించి మాట్లాడుతూ, ఇది చాల అవసరం అన్నారు. భాగస్వామ్యాలు వాస్తవ ప్రపంచ పరిష్కారాలలోకి పరిశోధన అనువాదాన్ని వేగవంతం చేస్తాయని ఆయన అన్నారు. విద్య సంస్థలు, పరిశ్రమల మధ్య అంతరం చాలా పెరుగుతోంది, సమర్థవంతమైన అభివృద్ధి కోసం పరిశ్రమ వనరులతో విద్యా పరిజ్ఞానాన్ని కలపడం చాల అవసరం అని చక్రవర్తి అన్నారు. టాలెంట్ పైప్‌లైన్ గురించి మాట్లాడుతూ, సహకార ప్రాజెక్టుల ద్వారా తరువాతి తరం బయోటెక్నాలజి సంస్థకు శిక్షణ ఇవ్వడం ముందుకు మార్గమని ఆయన నొక్కిచెప్పారు

అంటు వ్యాధులను ఎదుర్కోవడం తక్షణ అవసరం అని ఆయన అన్నారు.ఇంకా చక్రవర్తి మాట్లాడుతూ, కరోనా మహమ్మారి వేగవంతమైన రోగనిర్ధారణ, టీకా అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసిందని తెలిపారు. యాంటీబయాటిక్ మందులు అంటే బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా క్రియాశీలకంగా ఉండే ఒక రకమైన యాంటీమైక్రోబయల్ పదార్థం ఎక్కువ గా వాడడం ద్వారా రోగనిరోధక శక్తిని కోల్పోతున్నారని ఇది చాల ఆందోళన చెందాల్సిన విషమని తెలిపారు. యాంటీబయాటిక్ మందులు విచ్చల విడిగా వాడడం మానాలన్నారు. విచ్చలవిడిగా వాడకం పెద్ద ముప్పుకు దారి తీయవచ్చును అన్నారు. కొత్త రోగకారక క్రిములను గుర్తించడానికి, వాటిని పరిష్కరించేందుకు విజిలెన్స్, పరిశోధన చాలా కీలకం, అతను ప్రసంగిస్తూ తన 30 నిమిషాల గమనికను ముగించాడు

చక్రవర్తి అంతర్జాతీయ వ్యవహారాల ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ సలహాదారు బోర్డు సభ్యుడు. ఈయన భారతదేశానికి చెందిన మరో ఇద్దరు నిపుణులతో పాటు ప్రధాన వక్తగా వ్యవహరించారు

మరోవైపు చక్రవర్తి థాయిలాండ్ పబ్లిక్ హెల్త్ వైస్ మినిస్టర్ థానక్రిత్ జితరీర్తో కూడా ఈవెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా సంభాషించారు. జితరీరత్ మరింత మందికి ఆరోగ్య సంరక్షణను అందించడం కోసం ప్రపంచ సహకారాలపై ఉత్సాహంగా ఉన్నారు.

బుధవారం ప్రారంభమైన సమావేశం మరో రెండు రోజులు కొనసాగి జూలై 12న ముగుస్తుంది.

# ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు దరఖాస్తు పొడిగింపు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భాషా, సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం మరియు సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యములో 'ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ మరియు సినిమాటోగ్రఫీ' రంగాల్లో ఆరు నెలల (ఆఫ్ లైన్ / ఆన్ లైన్ ) ఉచిత డిప్లొమా కోర్సు ను అందిస్తున్నారు. ఈ దరఖాస్తుల తేదీ ఈ నెల 30 వరకు పొడిగించామని సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ చైర్మన్ ఏం.సి. శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటోగ్రఫీ అభిరుచి గలవారు లేదా వృత్తిగా స్వీకరించేవారికి ప్రాథమిక ఫోటోగ్రఫీ తోపాటు పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలను, అధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్, పోసింగ్ లలో అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. ఆరు నెలలపాటు ఈ డిప్లొమా కోర్స్ శిక్షణ తరగతులు హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించబడుతాయని, ప్రాక్టికల్స్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుగుతాయని, ఆన్ లైన్ లో శిక్షణ పొందేవారు తప్పకుండ ప్రాక్టికల్స్ హాజరుకావసిఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో ( 8008021075 - 7095692175 ) ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని, వెబ్సైటు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు https://sapindia.org/free-workshop-sలింక్ ద్వారా చేసుకోగలరని, నమోదుకు ఆఖరు తేదీ జులై 30 వ తేదీ అని ఏం.సి. శేఖర్ తెలిపారు.

## బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ ఇంచార్జ్ కోట నీలిమ.



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : యావత్ తెలంగాణ ప్రజలు ఎంతో గొప్ప భక్తి తో కొలిచే బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణోత్సవం ను కన్నుల పండుగ గా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ ఇంచార్జ్ కోట నీలిమ అన్నారు, బుధవారం అంత్యంత వైభవంగా జరిగిన ఎల్లమ్మ తల్లి రథోత్సవం లో ఆమె తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సతీమణి నందిని మల్లు తో కలసి పాల్గొన్నారు, ప్రత్యేక పూజలు చేసారు, ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ ఏ ఏడాది బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం ఎంతో వైభవం గా జరిగింది అన్నారు, ప్రభుత్వం, దేవాదాయ శాఖ, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గారి పర్యవేక్షణ లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు, అదే విదంగా సనత్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిది అన్నారు, అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు వాలంటీర్ లు గా నియమించి భక్తుల కోసం పలు సేవలు అందించమని ఆమె తెలిపారు, కళ్యాణం, రథోత్సవం ఎంతో ప్రశాంతగా ముగిసింది అని, అందుకు సహకరించిన పోలీసులకు, జి హెచ్ ఎం సీ సిబ్బంది కి, ఇతర ప్రభుత్వ అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు

## వనస్థలి సమస్యల పరిష్కారానికి నిధులు కెటాయించండి

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి కార్పోరేటర్ రాగుల వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిదులు కెటాయించాలని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జిహెచ్ఎంసి కమీషనర్ అమ్రపాలిని కలిసి వినతి పత్రం అందజేశారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాలు, సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్లు, నాలా సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి నిధులు కెటాయించాలని కోరారు. స్పందించిన కమీషనర్ సానుకూలంగా స్పందించారని కార్పోరేటర్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కార్పోరేటర్‌తో పాటు నాగార్జున కాలనీ నాయకులు మోహన్‌రెడ్డి, క్రిష్టియన్ కాలనీ హరించదర్‌రెడ్డి, వెంకటరమణ కాలనీ నవీన్, యశోదనగర్ కాలనీ నాయకులు యాదవరెడ్డిలు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

● అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేయాలి ● రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు నివారించడానికి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ అధికారులకు సూచించారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో వైద్య ఆరోగ్య, శానిటేషన్, ఎంటమాలజీ, మలేరియా విభాగాల అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ కు చేపట్టాల్సిన చర్యలపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట తో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. నగరంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం డెంగ్యూ కేసుల విషయమై రాష్ట్రవ్యాప్తంగా పరిశీలన చేస్తూ, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. నగరంలో విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృఎత చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యా రోగ్య, శానిటేషన్, ఎంటమాలజీ, తదితర అనుబంధ విభాగాలు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభా వంతో కృఎషి చేయాలన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు.

పారిశుధ్య కార్యక్ర మాలు క్రమం తప్పకుండా నిర్వహి ంచాలని సూచించారు. వర్షంతో వాటర్ స్యాగ్నేషన్ అవడం, అపరిశు భ్రతతో దోమలు వృఎద్ధి చెంది డెంగ్యూ ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని, వ్యాధుల పరిస్థితి పై రోజువారీ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని, డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృఎష్టి కేంద్రీకరించి తక్షణమే కట్టడి చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంటింటి సర్వే చేసినప్పుడు గుర్తించిన జ్వరం కేసులకు సంబంధించి వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ పై ప్రత్యేక దృఎష్టి సారించాలని, డెంగ్యూ తదితర కేసులు పెరగకుండా నియంత్రించడంలో చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి డెంగ్యూ నియంత్రణలో భాగస్వాములను చేయాలన్నారు. డెంగ్యూ, తదితర వ్యాధులు, జ్వరం వంటివి ప్రబలకుండా ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టల్ విద్యార్థులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లతో సమావేశాలు నిర్వహించి యాంటి లార్వా ఆపరేషన్ పై అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా నగరంలో వ్యాధ్యులు ప్రబలకుండా ఏ విధంగా శానిటేషన్ నిర్వహిస్తున్నది, దోమల నియంత్రణకు చేపడుతున్న చర్యలను శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవి కిరణ్ వివరించారు. జ్వరం వచ్చిన వారిని గుర్తించగానే ఎలా ట్రీట్మెంట్ చేస్తున్నామన్నది వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వివరించారు. నగరంలో 225 బస్తీ దవఖానాలు ఉన్నాయని, జ్వరగ్రస్తులను గుర్తించగానే బస్తీ దవఖానాలలో చేర్చి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అనుబంధ శాఖలు సమన్వయంతో ప్రజలకు డెంగ్యూ ఇతర వ్యాధుల నివారణ దోమల నియంత్రణకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సి.ఎం.హెచ్.ఓ డాక్టర్ పద్మజారాణి, ఎంటమాలజీ చీఫ్ రాంబాబు, సంగారెడ్డి, మల్కాజ్గిరి, రంగారెడ్డి జిల్లాల డిఎం అండ్ హెచ్ ఓ లు, ఈఎంహెచ్ఓ, డిప్యూటీ ఈ ఈ లు, మలేరియా అధికారులు, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ సమస్యలను పరిష్కరించాలి

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లోని సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బుధవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృఎద్ధి పనులు నల్లగండ్ల హుడా కాలనీ, నానక్ రామ్ గూడ,గౌలిదొడ్డి, కేశవ నగర్, గోపన్ పల్లి లో భూగర్భడ్రైనేజీ,సీసీ రోడ్డు, మంచినీటి, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. నల్లగండ్ల హుడా కాలనీలోని కమ్యూనిటీ హాల్ కు మరమ్మత్తులు చేపట్టాలని, ఖజాగూడలో గల సాయి ఐశ్వర్య కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్ చేయాలనీ సూచించారు. క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలనీ, కేశవ నగర్ కాలనీలో స్మశాన వాటిక అభివృఎద్ధికి కృఎషి చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డికి ఇచ్చిన వినతిలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, కోశాధికారి దొర బాబు,అర్జున్ రావు సీనియర్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనవాసాల మధ్య మత్తు పదార్థాలు సేవిస్తే కఠిన చర్యలు- ఏసీపి కృష్ణయ్య



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :జనవాసాల మధ్య మత్తు పదార్థాలు సేవిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ఏసీపీ కృఎష్ణయ్య హెచ్చరించారు. లింగోజిగూడ డివిజన్ జనప్రియ అపార్ట్ మెంట్ చుట్టుప్రక్కల రోజు రాత్ర వేళలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి త్రాగడం వల్ల అపార్ట్ మెంటు వాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్ట ఆరోపించారు. ఆయన సహకారంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆకస్మికంగా ఏసీపీ కృఎష్ణయ్య ,సిఐ సైదిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 60 మంది క్రైమ్ సిబ్బంది ఎస్ బి ఇతర పోలీసులు పెద్ద ఎత్తున వచ్చి మూకుమ్మడిగా 8 బ్లాక్ ల చుట్టూ తిరిగి అపార్ట్మెంట్స్ వాసులకు ధైర్యం కల్పించి వెళ్లారు. ఎవరైనా మీకు తెలియని వారు వచ్చి అక్కడ త్రాగునటుతున్నట్టు అగుపించిన వెంటనే సరూర్నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ ఎస్సైలు శ్రీనివాస్, లక్ష్మయ్య, గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు

## టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ రజిత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన సర్కిల్ 29 పరిధిలో నిర్మాణాన్ని బుధవారం రోజున పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంతో కలిసి అక్రమ నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సీతాఫలమండి టి.ఆర్.టి. లోని పరిమితులు మించి నిర్మిస్తున్న ఒక నిర్మాణాన్ని కూల్చివేశామని టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్, టిసిపి సరితా సేన్, వార్డ్ టౌన్ ప్లానర్ ప్రకాష్, మౌనిక, చైన్ మెన్‌లు ఆంజనేయులు, నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మొహార్రం పండుగను రాకను పురస్కరించుకుని మంగళవారం సాలార్‌జంగ్ మ్యూజియంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నగర అదనపు సి.ఇ. విక్రంసింగ్ మాన్, నగర అదనపు ట్రాఫిక్ సి.పి.పి. విశ్వ ప్రసాద్,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా, ఏమ్మెల్సీ మీర్జా రియజ్ ఉల్‌హసన్,పాత నగరం ఏమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్, మీర్ జుల్ఫేకర్ అలీ,షియా మత పెద్దలు,నగర పోలీసు ఉన్నతాధికారులు, బల్దియా,ఆర్ అండ్ బి.,అగ్నిమాపకదళం,ట్రాన్స్‌కో,వైద్య అరోగ్య,నెహ్రూ జూలాజీకల్ పార్కు,తెలంగాణ వక్ఫ్ బోర్డు, హెచ్.ఈ.హెచ్. నిజాం రిలిజియన్ ట్రస్ట్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొహార్రం పండుగ సందర్భంగా పాతబస్తీలో నిర్వహించే బీబీకా ఆలం ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పోలీసు శాఖ ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. మొహారం ఊరేగింపులో పాల్గొనే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా వారికి తగిన పార్కింగ్ సదుపాయాలు చేకూర్చడం జరుగుతుందని,ట్రాఫిక్‌కు ఏలాంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్‌ను దారిమళ్ళిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# వనస్థలిపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మధుసూదన్‌రెడ్డి

## నియామక పత్రం అందజేసిన మధుయాష్కి గౌడ్




వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలి పురం డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లుగా మధుసూదన్‌రెడ్డి నియమి తుల య్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకంతో తనను వనస్థలిపురం డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ పటిష్టతతో పాటు విద్యార్థి, యువజనుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డిలకు ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం




ఆల్వాల్, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గౌడ్, జి. కె. హన్మంత్ రావు, లతో, అధికారులు ఎంటమాలజీ విభాగం, దేవాదాయా శాఖ లతో కలసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాటు అభివృఎద్ధి పనుల అమలు తీరు, నూతనంగా చేపట్టవలసిన పనులపై అలాగే మల్కాజ్గిరి నియోజక వర్గానికి సంబందించిన మురుగు కాల్వల మల్లింపు, సరస్సుల సుందరీకరణ వంటి అంశాల పై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసుచనలు చేశారు. నియోజకవర్గం లోని అన్ని డివిజన్లలో గత ప్రభుత్వంలో మంజూరి అయి అసంపూర్ణంగా ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని, అలాగే కాలనీ లలో మౌలిక వసతుల రూపకల్పనా, ఇతర సమస్యల్లను గుర్తించి వాటి పరిష్కారానికి తగు ప్రతిపాదనలు రూపొందించి పై అధికారుల కు పంపి నిధులను కేటాయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ విషయంలో అధికారులు ఏమాత్రం అలసత్వం వహించరాదనీ హెచ్చరించారు.కార్యక్రమంలో మీనా, డోలి రమేష్, రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం నిర్ణయించాలి : ఎం చంద్రశేఖర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్కీం వర్కర్స్, కాంట్రాక్ట్ , క్యాజువల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26000 నిర్ణయించాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో నాయకులు ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమాలు, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని సింగరేణి బొగ్గు గనులను సింగరేణి ప్రభుత్వ సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు . కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ రంగ సంస్థలను ధారాధత్తం చేసే దానికోసం ఏర్పాటు చేసిన నేషనల్ మానిటైజేషన్ పైపులైను రద్దు చేయాలన్నారు. ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడాన్ని సంహరించుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. కొత్త వాళ్ళని బోర్డులో నమోదు చేసుకోవాలని ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఆశ వర్కర్లకు పరీక్షల నిర్వహించే విధానాన్ని రద్దు చేసి, అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి వివోవో వైద్య ఆరోగ్య రంగంతోపాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించాలన్నారు. జీవో 51ని సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సీఐటియు నాయకులు కార్యకర్తలు ప్రవీణ్ ఎన్స్.ఎల్లమ్మ, కిషన్, రత్నం, యాదగిరి, మాణిక్యం, అంగన్వాడి ఆశ మున్సిపల్ కార్మికులు ఇండస్ట్రియల్ అసంఘటిత రంగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి నేడు రెండో బోనం కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃచారిత్రాత్మకమైన గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాల్లో అమ్మవారికి భక్తులు ప్రత్యేకంగా సమర్పించే తొమ్మిది బోనాల్లో భాగంగా గురువారం అమ్మవారికి రెండో బోనం సమర్పణ కార్యక్రమం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఆలయ కమిటీ కార్య నిర్వాహణాధికారి రాజు కోవెల,తాత్కలిక ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అర్వింద్ మహేష్ కుమార్లు తెలిపారు. అమ్మవారి రెండో బోనం సమర్పణ కార్యక్రమానికి భారీ ఏత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్నందున, అందుకు తగ్గట్లుగానే అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు.



అనారోగ్యంతో గౌతమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాలాజీ నగర్ డివిజన్ మాజీ జిఎస్ హబీబ్ నగర్ మొహమ్మద్ అహ్మద్ ను కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, ఆరోగ్య పరిస్థితి వివరాలు డ్యూటీ డాక్టర్ గారిని అడిగి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. – అల్లాపూర్, మేజర్ న్యూస్

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : పార్టీ శ్రేణులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ బీఆర్ఎస్ నాయకులు కుంట్ల నందు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శంభిపూర్ రాజు నందుని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనంత స్వామి, నాయకులు అమర్నాథ్, రమేష్,లక్ష్మణ్, శ్రీనివాస్, అశోక్, కృాఎష్ణా, కోటేష్, ప్రసాద్ పాల్గొనారు.

## ఓయూలో జర్నలిస్టులపై జరిగిన పోలీసుల దాడిని ఖండిద్దాం...

★అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

★టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

★హైదరాబాద్ అధ్యక్షుడు శంకర్, మేడ్చల్ అధ్యక్షుడు బాలరాజు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి(జులై 10): ఉస్మానియా యూనివర్సిటీలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను అమానుశంగా పోలీసులు లాక్కెళ్లడం అప్రజాస్వామికమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షులు శిగ శంకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజులు ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన జీటీవీ ప్రతినిధి శ్రీ చరణ్ పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. చొక్కా పట్టుకుని లాక్కెళ్లడమే కాకుండా, కెమెరాలను తీయొద్దంటూ బెదిరించడం దారుణమన్నారు.

# పార్కుల అభివృద్ధికి కృషి

▶▶ నిధులు మంజూరు చేయండి అధికారులకు ఆదేశం

▶▶ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ▶▶ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్, న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధి లోని గాయత్రి నగర్ లో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, జి.హెచ్.యం.సి. అధికారులతో కలిసి రాక్ గార్డెన్ (సున్నం చెరువు పార్క్) అభివృఎద్ధి పనులను పరియవేక్షించారు, మార్నింగ్ వాకర్స్ మౌలిక వసతులు కల్పించాలని కోరగా ఎమ్మెల్యే తక్షణమే అధికారులకు నిధులు మంజూరు చేస్తామని దానికి తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే తులసినగర్ స్థానికుల పిలువు మేరకు తులసి నగర్ కాలనీ వాసులతో కలిసి కాలనిలో పర్యటించారు. స్థానికుల వినతి పాత్రలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు నెలలుగా నీటి ఎద్దడితో బాధపడుతున్నారని, వీధి దీపాలు వెలగడం లేదని, బస్తీలో ఉన్నటువంటి ఆరు ట్రాన్స్ఫార్మర్ లకు ఫెన్సింగ్ వేయాలని, నిత్యం విద్యాబోధనకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదకరంగా ఉందని తక్షణమే ఫెన్సింగ్ వేయించాలని, శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలను మార్చాలని, దోమలబెడదా వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారానికోసారైనా ఫాగింగ్ చేయించాలని, విధుల్లో స్వీపింగ్ సరిగా జరగడం లేదని ప్రతి రోజు స్వీపింగ్ చేయించాలని కోరగా ఎమ్మెల్యే గారు అధికారులకు స్థానికులు కోరిన పనులను సత్వరమే చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, జి హెచ్ ఎం సి అధికారులు ఈ ఈ సత్యనారాయణ, ఏఇ రంజిత్, జలమండలి అధికారులు డి జి ఎం రవి, లైన్ మెన్ మొగులయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ బలరాం, వీరా రెడ్డి, పిల్లి తిరుపతి, నాగుల సత్యం, సంజీవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, నూర్, జావీదుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ,శ్రీనగర్ కాలనీలలో బుధవారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీలలో నెలకోన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో పారిశుధ్య,ఆంతర్గత రోడ్డు,డ్రైనేజీ వంటీ సమస్యలతో ప్రజలు ఇబ్బందుల కు గురి అవుతున్నారని కార్పోరేటర్ దృాఎష్టికి తెచ్చారు. దీంతో సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం అయ్యేలా తగిన కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా కాలనీ నాయకులు విఠల్ నాయక్,కాంగ్రేస్ నాయకులు పార్వతీ నాయక్,మధుమతి,చందర్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త సి బ్రహ్మం ఇటీవల స్యాస్త్ర చికిత్స చేసుకొని అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణ రావు, కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ బ్రాహ్మం నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.– అల్లాపూర్, మేజర్ న్యూస్

## ఎమ్మెల్సీ-ఎమ్మెల్యేలనుకల్సిన తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి బృందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గోల్కొండ సతీష్ సభ్యుల ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర శాసన సభ ప్రాంగణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో శాసన మండలి సభ్యులు జీవన్‌రెడ్డి,రాష్ట్ర శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌లనుకల్సి గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందని కమిటీ చైర్మన్ గోల్కొండ సతీష్ తెలిపారు. అందుకు గౌరవ సభ్యులు స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికై సమగ్రమైన నివేదికను ఉన్నతాధికారులవద్దకు చేరవేసి,ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అక్రమాలు చోటుచేసుకోకుండా అర్హులైన లబ్దిదారులను ఏంపిక చేయడంలో కీలక పాత్రను పోషించే గ్రామస్థాయి ఉద్యోగి నేడు లేకపోవడంవల్ల ప్రజలనుంచి వచ్చే వినతి,సమస్య పత్రాలను ప్రభుత్వ దృష్టికి,పాలకుల దృష్టికి తీసుకువెళ్ళే రెవెన్యూ వారధి లేనందున రాష్ట్ర ప్రజలు ఆనేక ఇబ్బందులకు గురిఅవుతున్న విషయం నిజమేనని,ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంకూడ ఏకాభిప్రాయానికి వచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. గ్రామస్థాయిలో పనిచేసినటువంటి వి.ఆర్.ఓ.లను ఆశాస్త్రియంగా రద్దు చేసి,వారి ఆత్మ గౌరవాన్ని కోల్పోయే విధంగా గత ప్రభుత్వాలు కక్ష పూరిత నిర్ణయం తీసుకున్నాయన్నారు. నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న ఉద్యోగులు,రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చేదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని,ఎన్నో సంవత్సరాలనుంచి భూ పరిరక్షణలో నిమగ్నమై భూబకాసుల దౌర్జన్యాలకు ,దాడులకు గురై ప్రభుత్వ సంక్షేమమే ధ్యేయమని నియమ నిబద్ధతతో గ్రామస్థాయిలో సరిపడ వసతులు లేనప్పటికి ప్రజలకు ఉపయోగపడే ధృవపత్రాలతోపాటు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కీలక పాత్రను పోషించిన గ్రామస్థాయి ఉద్యోగులను తొలగించడం ఎంతవ రకు సమంజసమని వారు ప్రశ్నించారు. రాత్రికి రాత్రే లాటరీ పద్ధతిలో సరియైన స్పష్టత లేకుండా అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి 24 గంటల్లో ఇతర శాఖల్లోకి విధుల్లో చేరాలని కఠినమైన నిర్ణయం తీసుకోవడంవల్ల వి.ఆర్.ఓ.లు మానసికంగా ఎంతో బాధకు గురిఅయ్యారని వారు చెప్పారు. వి.ఆర్.ఓ.ల స్థాయికి తగ్గ పోస్టులు ఇవ్వకుండా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవిధంగా ఇతర శాఖల్లో బదిలీ చేయడం రాజ్యాంగాన్ని అవమాన పర్చినట్టేనని వారు అభిప్రాయపడ్డారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డినికల్సి శాస్త్రియ పద్ధతిలో రాష్ట్రంలో ఉన్న 10,909 గ్రామాలకు రెవెన్యూ ఉద్యోగులను నియమించే ందుకు తమవంతు కృషి చేస్తామని వి.ఆర్.ఓ. యాక్షన్ కమిటీ ప్రతినిధి బృందానికి తగిన హామీ ఇచ్చారు. ప్రారంభంలో యాక్షన్ కమిటీ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా ఏమ్మెల్సీ,ఏమ్మెలనుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. గౌరవ సభ్యులనుకల్సిన వారిలో చైర్మన్ గోల్కొండ సతీష్,ప్రధాన కార్యదర్శి హరాలే సుధాకర్‌రావు,అదనపు సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్,వైస్ చైర్మన్ చింతల మురళి,ప్రతిభ,జగిత్యాల జిల్లా చైర్మన్ తిరుపతి,కరీంనగర్ జిల్లా జె.ఏ.సి.నాయకులు యాదగిరి,హైదరాబాద్ జిల్లా కోశాధికారి శేఖర్,రంగారెడ్డి జిల్లా జె,ఏ.సి.నాయకులు శ్రీహరి ఉన్నారు.

## మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరం : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద పేర్కొన్నారు. బుధవారం 75వ వనమహోత్సవ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా కూకట్ పల్లి జోన్ పరిధి జిహెచ్ఎంసి జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం మున్సిపల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మొక్కలను నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ భూమిపై చెట్లు విస్తృతస్థాయిలో పెంచినప్పుడే సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండటంతో పాటు వాతావరణంలోని కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహా వివిధ విభాగాల అధికారులు, అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ రఘువీర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, వుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## సురభి థియేటర్‌లో ప్రారంభమైన ఆషాఢ మాస నాటక మహోత్సవం

### హాజరైన కవులు, కళాకారులు, కాలనీల వాసులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియం ప్రాంగణంలోని సురభి థియేటర్‌లో ఆషాడ మాస శతాబ్ది బోనాల ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సంయుక్త సమర్పణలో శ్రీ వినాయక నాట్యమండలి వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన నాటక మహోత్సవానికి శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కె. లక్ష్మయ్య ముఖ్య అతిధిగా హాజరై నాటకమహోత్సవాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలను, సురభి నాటకాలను సమాజానికిఅందించాలనే సంకల్పంతో ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి, ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని నాటకాలు వేస్తున్న శ్రీ వినాయక నాట్య మండలి వారి కృషి అభినందనీయమన్నారు. నాటకాన్నే నమ్ముకున్న శ్రీవినాయక నాట్య మండలి కళాకారులను ఆదుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కళాకారులకు ప్రభుత్వం నుంచి మంచి సహకారం అందాలని ఈ సందర్భంగా కొలిశెట్టి లక్ష్మయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. నాటక మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కవులు, కళాకారులు, వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులు హాజరై నాటకాన్ని వీక్షించి కళాకారుల నటనా ప్రావీణ్యాన్ని కొనియాడారు.

## స్కూల్ ఆటోలు-స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టిన నగర ట్రాఫిక్ పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనిబంధనలకు విరుద్ధంగా ఆటోల్లో అధికంగా విద్యార్థులను తరలించడం, ఫిట్‌నెస్ బస్సుల్లో విద్యార్థులను స్కూళ్ళను తరలించే వాటిమీద నగర ట్రాఫిక్ పోలీసులు గత నెల 27వ తేదినుంచి జంట నగరంలో ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. అందులో భాగంగా బుధవారం జంట నగరంలోని పలు ప్రాంతాల్లో నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా ఉదయం వేళ7.30నుంచి,9.30 గంటలవరకు, మధ్యాహ్నం 3.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటల సమయంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా ఆటోల్లో స్కూల్ విద్యార్థులను తరలించడంలో ఏంతమంది విద్యార్థులను ఆటోల్లో ఏక్కించుకుంటున్నారు,ఆటోల కండిషన్ ఏవిధంగా ఉందో ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లనుంచి పూర్తి వివరాలు సేకరించడమేగాక, ఆటోల్లో నిబంధలకు విరుద్దంగా అధికంగా విద్యార్థులను తరలిస్తే, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా స్కూల్ బస్సుల్లో విద్యార్థులను తరలించే బస్సుల కండిషన్‌తోపాటు ఫిట్‌నెస్‌నుకూడ ప్రత్యేకంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రధానంగా నగర ట్రాఫిక్ పోలీసులు ఆటోలు,స్కూల్ బస్సుల కండిషన్ ఏవిధంగా ఉందో, డ్రైవర్లు ఏంత మేరకు ఆటోల్లో,స్కూల్ బస్సుల్లో విద్యార్థులను తరలిస్తున్నారు,ఆ వాహనాల ఫిట్‌నెస్‌పై కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. మొదటిసారిగా డ్రైవర్లను హెచ్చరిస్తున్నారు,మరోసారి తిరిగి ట్రాఫిక్ నిబంధలకు విరుద్ధంగా వ్యవహారిస్తే, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించి వదిలివేస్తున్నారు.

## నగర పోలీస్ విభాగంలో ప్రత్యేక పోలీస్ అధికారుల నియామకంకోసం దరఖాస్తుల ఆహ్వానం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ సిటీ పోలీస్‌లో ప్రత్యేక పోలీసు అధికారులుగా (ఎస్.పి.ఓ.స్) నమోదు చేసుకోడానికి దరఖాస్తులను పూర్తిగా తాత్కలిక ప్రాతిపదిక కింద 120 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సైనికులు,మాజీ పారా మిలటరి బలగాలు,రిటైర్డు పోలీసు సిబ్బందినుంచి మాత్రమే దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నగర ట్రైనింగ్ సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ అదనపు కమీషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్.పి.ఓ.స్ ఉద్యోగాలకోసం అభ్యర్థులు ఈ కింద తెలిపిన షరతులకు సంబంధించి తగిన అర్హత కలిగిన ఉండాలన్నారు. మాజీ సైనికుడు,మాజీ పారా మిలటరితోపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వబడుతుందన్నారు. రిటైర్డ్ పోలీసు ఉద్యోగంకోసం దరఖాస్తు చేసుకునేవారుకూడ తప్పని సరిగ్గా తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్నట్లు తగిన స్థానికంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం (ఆధార్ కార్డు,ఓటర్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్) కలిగి ఉండాలన్నారు. మాజీ సైనికుల వయస్సు 01-08-2024 నాటికి 58 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలని, మాజీ పారా మిలటరి,రిటైర్డు పోలీసు సిబ్బందికి రెండేళ్ళలోపు సర్వీస్‌నుంచి పదవీ విరమణ చేసిన వారు ఉండాలని,గరిష్ట వయో పరిమితి 61 ఏళ్లు వారు దరఖాస్తు చేసుకోడానికి తగిన అర్హులన్నారు. గౌరవ వేతనంకింద నెలకు రూ.26,000లు,సెలవు అర్హత లేదని,వేతనం చెల్లింపు లేకుండా అవసరమైతే సెలవులు మంజూరు చేయబడుతుందన్నారు. అభ్యర్థులందరు తప్పని సరిగ్గా డిశ్చార్జ్ బుక్,డిశ్చార్జ సర్టిఫికేట్,రిటైర్మెంట్ ఆర్డర్ పత్రాలు,ఆధార్ కార్డు,పాన్ కార్డు,టెక్నికల్ ట్రేడ్ ప్రొఫిషియన్స్ సర్టిఫికేట్ కలిగిన మాజీ సైనికులు,మాజీ పారా మిలటరి,డ్రైవర్ అభ్యర్థులకు మాత్రమే చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్,మూడు పాస్ పోర్ట్ సైజు ఛాయా చిత్రాలు,ఓరిజినల్,జిరాక్స్ కాపీనికూడ కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులందరు వ్యక్తిగతంగా ఎస్.పి.ఓ.స్.ఆఫీస్,సి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్,పేట్లబుర్జు,సిటీ కాలేజీ,హైదరాబాద్ కార్యాలయాన్ని సందర్శించి, దరఖాస్తును సమర్పించాలని,ఫోన్ కాల్స్‌లు ఏట్టి పరిస్థితుల్లోను అంగీకరించబడవని ఆయన తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేది 18-7-2024 సాయంత్రం ఐదు గంటలలోపు సమర్పించాలని,ఆ తర్వాత కార్యాలయం మూసి వేయబడుతుందని ట్రైనింగ్ కార్ హెడ్ క్వార్టర్స్ నగర అదనపు కమీషనర్ ప్రకటనలో తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం సిఐటీయు అధ్వర్యలో డిమాండ్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ఇండస్ట్రీయల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం ముడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కోనసాగించిన సంస్కరణలు, ప్రవేటీకరణలను వేగవంతం చేయడం దారుణమన్నారు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిమాండ్స్ డే ను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్,నరసింహ,అదాం,సంతోష్,మోయిన్ పాషా,శ్రీనివాస్, శివ,సోమయ్యచారి, మన్మదరావు, విజయకుమార్, నరసింహ,యాదగిరి,అరవింద్,నాగరాజు,రవీందర్,సతీష్ లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ నుంచి ప్రజలు వారి సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డికి తెలియజేయడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన మీ సమస్యలను నా సమస్యలుగా భావిస్తానని, మీకు ఎల్లప్పుడూ నేను తోడుగా ఉంటానని అన్నారు. ఏ సమస్య ఉన్న నేనున్నాను అనే హామీ ఇచ్చి సమస్యలకు పరిష్కారం చూపుతానని అన్నారు.